# తిమ్మమాంబ

తిమ్మమ్మ మర్రిమాను చారిత్రాత్మక నవల



బాలగొండ ఆంజనేయులు

# తిమ్మమాంబ

## తిమ్మమ్మ మర్రిమాను చారిత్రాత్మక నవల


రచన

**బాలగొండ ఆంజనేయులు** B.Com ., (B.L)

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు వారి కార్యాలయం, హైదరాబాద్



ప్రచురణ

సాయి పబ్లికేషన్స్,

అనంతపురం – హైదరాబాదు

**తిమ్మమాంబ**

తిమ్మమ్మ మర్రిమాను చారిత్రాత్మక నవల

**బాలగొండ ఆంజనేయులు**

ముద్రణ : జనవరి 2013

ముఖచిత్రం : రమణజీవి

డిజైన్, బుక్‌మేకింగ్ : జుగాష్‌విలి

డి.టి.పి: రాము, నరేంద్రకుమార్

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు

ప్రతులకు

సోల్ డిస్ట్రిబ్యూషన్ : విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్

నవయుగ బుక్‌స్టాల్, కదిరి

సాయి ప్రచురణలు

111 రాజహంస కింగ్‌డమ్ అపార్ట్‌మెంట్స్

ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, శ్రీనివాసనగర్,

అనంతపురం

మొబైల్ : 9440901987

Email: balagondaanjaneyulu @ gmail.com

వెల : 100 రూ॥లు

# నవలా వటవృక్షం

## ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

చారిత్రక నవలా చక్రవర్తి

శ్రీ బాలగొండ ఆంజనేయులు గారు వృత్తి రీత్యా సమాజ రక్షకులు. ప్రవృత్తి రీత్యా సాహితీ ప్రియంభావుకులు. తొలకరి చినుకులు – మొగ్గల్లజడ కథలు మార్గదర్శివంటి రచనలతో లోగడ వారు సమాజానికి మార్గదర్శనం చేశారు. ఇంకా అముద్రిత రచనలు చాలా ఉన్నాయి. అంతేకాక వీరు అధ్యాత్మిక సంపన్నులు. అందువలననే సమాజ శ్రేయస్సుకి జాతి మత కుల వర్గ వర్ణ విభేదాల కతీతంగా నిరంతరం పరిశ్రమిస్తున్నారు. ప్రతివారికి తమ స్వస్థలం మీద కొంత అభిమానం, అనురాగం ఉండటం సహజం. రాయలసీమలోని ప్రతి పుట్టకు గుట్టకు ప్రాచీన చరిత్ర ఉంది. రేనాటి చోళులు రాజ్యమేలిన పొత్తపినాడు ఇదేనని పరిశోధకుల భావన. నన్నిచోడుడు ఇక్కడి వాడే. 'ఇదే పెన్న ఇదే పెన్న ఇదే పినాకిని నిదానించినదు వట్టి ఎడారి తమ్ముడూ' ఇది విద్వాన్ విశ్వం గారి పెన్నేటి పాటలోని పంక్తులు. రాయలసీమ రత్నం శ్రీ ఆంజనేయులు గారు ప్రస్తుతము చారిత్రక నవల రచించారు. ఇందలి మర్రిమాను నేటికీ సజీవంగా ఉంది. దీని వెనుక గల కథ రాయలసీమలో అందరికీ సుపరిచితమే. ఇదొక చరిత్రకాంశము. దీనినే తిమ్మమ్మ మర్రిమాను అనే పేరుతో బుర్రకథగా లోగడ రచించడం జరిగింది. నేనా కథను హైదరాబాదులో విన్నాను. చారిత్రక నవలా రచన సులభం కాదు. అదొక యోగము, ఒక యాగము. రచయిత పరకాయ ప్రవేశం చేసి కథాకాలంలోనికి వెళ్ళాలి. ఆనాటి వేష భాషలు భూషలు చారిత్రక ప్రామాణ్యంలో అభివర్ణించాలి. ఇంకా రీడబిలిటి తగ్గకూడదు. లేకుంటే పాఠకుడు మరేదో సస్పెన్సు థ్రిల్లర్ లేదా స్టెరాయిడ్ వంటి శృంగారోత్ప్రేరక రచయిత పుస్తకం పట్టుకుంటాడు. చారిత్రక నవలలో ఇతి వృత్తంతోపాటు గతవైభవ పునరుద్ధరణం కూడ ఒక ప్రధానాంశమే. శ్రీ ఆంజనేయులుగారు ఈనవలలో పైన సూచించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకొని సరళమై జనసామాన్యానికి అందుబాటులో ఉండేలా వాక్య నిర్మాణంతో రచన సాగించారు.

సందర్భోచితంగా అలంకారాలు ప్రయోగించారు. ఇందలి ప్రధాన పాత్రలు మనకు కంట తడి పెట్టిస్తాయి. అంటే రచనలో రసార్ద్రత  ఉంది.

బుక్కపట్టణం సంస్థనాధీశునిగా శ్రీ చెన్నక వెంకటరాయల పట్టాభిషేకోత్సవంతో కృతి ప్రారంభమై తిమ్మమ్మ తనువు చాలించడంతో కృతి ముగిసింది. తర్వాత ఏమైంది? వదిన పుట్టమ్మలో మార్పు వచ్చిందా? అజ్ఞాతయోగి ఆశీస్సులెట్టివి? తిమ్మమ్మ మర్రిమాను గయలోని బోధివృక్షమువలె పవిత్రమైనది. 90 అధ్యాయములు గల ఈ చారిత్రక నవల కొన్ని వందల సంవత్సరముల నాడు రాయలసీమ జనజీవనాన్ని మనకళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తున్నది. ఆనాటి అమరనాయకులు, పాలియగాండ్రు, విజయనగర ప్రభువులూ వారిచ్చిన బహుమానాలు అన్నీ మనం ఈ నవలలో దర్శింపవచ్చు. ఇదొక చక్కని ప్రయత్నం. ప్రయోజనాత్మకమైనది. చారిత్రక కథా నిర్మాణములో నవలలు వ్రాయడం విశ్వనాథ, బాపిరాజు, నోరి, పిలకా గణపతి శాస్త్రిగార్లతోనే ఆగిపోలేదు. ఇదొక జీవనగంగ. సాంస్కృతిక స్రోతస్విని.

నా కిష్టమైన ఈ నవలా ప్రక్రియలో ఒక ఉన్నత వ్యక్తి ప్రవేశించి విజయం సాధించినందుకు ఎంతో అభినందిస్తున్నాను. శ్రీ బాలగొండ ఆంజనేయులు గారు భావితరములకు ఆదర్శమూర్తులుగా ఉండగలరు. తినబోతు రుచులు అడగటం ఎందులకు? కథను చదివి రసాస్వాదన చేయండి. ఇదొక నవలా వటవృక్షం - ఊడలతో నీడలతో మన సేద తీరుస్తుంది- ఆనందించండి - ఇతిశం!

**ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్**
చారిత్రక నవలా చక్రవర్తి

2-2-647-132 బి
సి.ఇ. కాలనీ, హైదరాబాదు
తేది: 6-12-2012
నందన - కార్తీకం

# తిమ్మమాంబ

## 1

బుక్కపట్టణం సంస్థానాధీశుడిగా శ్రీచెన్నక వెంకటరాయల పట్టాభిషేకానికి సర్వం సిద్ధం చేయబడింది.

సభామందిరం రంగురంగుల పూలతో, పచ్చని తోరణాలతో, పట్టు పరదాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడివుంది. వేదికపై పట్టాభిషేక మహోత్సవానికి చక్కటి సింహాసనం, సింహాసనానికి ఇరుప్రక్కల ముఖ్యులైన వారు కూర్చోవటానికి అటు రెండు ఇటు రెండు ఆసనాలు ఏర్పాటు చేశారు. కుడివైపున ఎత్తైన బల్లమీద శ్రీ వెంకటేశ్వరుని విగ్రహం గంధం,పూలతో చక్కగా అలంకరింపబడి పూజకోసం సిద్ధంగా ఆవిష్కరింపబడివుంది.

సభాసదులందరు తమ కోసం ఏర్పాటు చేసిన ఆసనాల్లో కూర్చొనివున్నారు. పట్టాభిషేకమహోత్సవం, ఎప్పుడు ప్రారంభమౌతుందాని ఎదురుచూస్తున్నారు.

సభలో కూర్చున్న ఓ యువకుడు తన ప్రక్కనున్న వృద్ధుడితో "పెద్దయ్యా! పెద్దరాజువీరయ్యగారు తన కుమారుడు మల్లయ్య ఉండగా తన అల్లుడు వెంకటరాయలవారికి ఈ సంస్థాన బాధ్యతలు ఎందుకు అప్పగిస్తున్నారు" అన్నాడు.

"మెల్లగా ఇలాంటి విషయాలు ఇక్కడ మాట్లాడకూడదు. అయినా చెబుతా విను, పెద్దరాజువీరయ్యగారు మహావీరుడు, నిష్కల్మశుడు, గొప్ప న్యాయనిర్ణేత. అందుకే తన కుమారుడు మల్లయ్య కంటే తన అల్లుడు వెంకటరాయలే వీరుడు, తెలివిగలవాడని సంస్థాన బాధ్యతలు ఆయనకు అప్పగిస్తున్నాడు". మెల్లగా వివరించాడు.

అంతలో మంగళవాయిద్యాలతో, జేజేధ్వనులతో, శ్రీ చెన్నక వెంకటరాయల వారు తన మామగారైన పెద్దరాజు వీరయ్య, ఇంకా బంధుమిత్రపరివారం వెంటరాగా ఠీవీగా నడిచివచ్చి, వేదిక మీద ఎదురుగా వున్న శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహం ముందునిలబడి, జ్యోతిని వెలిగించాడు. ఆంజనేయశాస్త్రి అగరుబత్తులు వెలిగించి, పూజ మొదలుపెట్టి, మంత్రోచ్చారణతో పూలు, అక్షింతలు వేయించి, నారికేళము పగులగొట్టించి, కర్పూరం వెలిగించి, హారతి ఇచ్చాడు.

దేవునికి నమస్కరించిన తరువాత సింహాసనం వద్దకు నడచి, సింహాసనం అధిష్టించాడు. రాజదుస్తులతో, మెడన చంద్రహారంతో, మెరిసే ఆభరణాలు, భుజకీర్తులతో, నుదుట తిరునామంతో, వెంకటరాయలు పున్నమినాటి చంద్రునివలె మెఱసిపోతున్నాడు. ఆస్థాన పండితుడు ఆంజనేయశాస్త్రి, మరికొందరు వేదపండితులు, మంత్రాలు పఠిస్తున్నారు, నిర్ణయించిన ముహూర్తానికి సరిగ్గా సభాసధులందరి సమక్షంలో పెద్దరాజు వీరయ్య వెంకటరాయలకు కిరీటం ధరింపజేసి, వీరఖడ్గం బహూకరించి, పట్టాభిషేక వేడుక ఘనంగా, ఆర్భాటంగా జరిపించాడు. వెంకటరాయల పక్కన వారి ధర్మపత్ని శ్రీమతి మంగమ్మగారిని కూర్చోబెట్టారు.

పెద్దరాజు వీరయ్య సభను ఉద్దేశించి "మంత్రి, సేనాధిపతులారా! సంస్థాన ఉన్నతోద్యోగులారా! బంధుమిత్రులారా! ఇక్కడున్న గ్రామపెద్దలారా! ప్రజలారా! అందరికి నా నమస్కారములు. నాడు నా విలువిద్యా నైపుణ్యతకు మెచ్చి బుక్కరాయలవారు ఈ బుక్కపట్టణం సంస్థానానికి నన్ను పెత్తనదారుగా చేశారు. నాకు వయస్సు మీరుతున్నందున మా మేనల్లుడు మరియు అల్లుడైన శ్రీ వెంకటరాయల వారి తెలివితేటలు, చతురతకు సంతృప్తుడనై నేడు ఈ సంస్థానానికి వారసుడిగా, సంస్థానాధీశుడిగా నియమిస్తూ వారికి బాధ్యతలు అప్పగిస్తున్నాను. మీరు నన్ను గౌరవించినట్లే శ్రీ వెంకటరాయలవారికి సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నాను." అన్నాడు.

వెంకటరాయలు లేచి "మహాజనులారా! మీకందరికి నా నమస్కారములు. మా మామగారైన శ్రీ పెద్దరాజు వీరయ్యగారు ఈ రోజు నాకప్పగించిన బాధ్యతలను త్రికరణశుద్ధిగా పాటించి, సుపరిపాలన అందిస్తానని, నిష్పక్షపాతంగా, రాగద్వేషాలకు అతీతంగా పనిచేసి మా మామగారి పేరు నిలబెడతానని,

అహర్నిశలు ఈ సంస్థాన సమస్యలపట్ల స్పందించి ప్రజలను నా కన్నబిడ్డలుగా చూసుకుంటానని మీ ముందు మా ఇలవేలుపు ఆ శ్రీనివాసునిమీద ప్రమాణం చేస్తున్నాను. ఆ తిరుమలేశుని కృపా కటాక్షాలు ఎప్పుడూ మనకు ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాను" తన ఉపన్యాసం ముగించాడు.

"నూతన సంస్థానాధీశులు శ్రీశ్రీ వెంకటరాయలవారికి" వేదికమీద కంఠధ్వని విని సభలో 'జై జై ' అంటూ జేజేలు వినిపించారు.

"రాజాధిరాజ రాజమార్తాండ శ్రీశ్రీచెన్నక వెంకటరాయలవారికి"

"జై జై" మరలా జేజే ధ్వనులు వినిపిస్తుంటే సభముగిసింది.

పట్టాభిషేక మహోత్సవం తిలకించిన వారందరూ సంతోషంగా వెళ్లిపోయారు.

## 2

బుక్కపట్టణం ప్రాంతంలో కరువు విలయతాండవం చేస్తూ వుంది. ప్రజలు సరిగా తిండిలేక బక్కచిక్కిపోయారు. పశువులు మేతలేక కళేబరాలుగా మిగిలాయి.

సంస్థానాధీశుడు వెంకటరాయలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి, సేనాధిపతి, కొంతమంది ఊరిపెద్దలు, పూజారి ఆంజనేయ శాస్త్రి సమావేశంలో పాల్గొన్నారు.

"మంత్రిగారు! మన కరువు సహాయక చర్యలు సవ్యంగా జరుగుతున్నాయా?" ప్రశ్నించాడు వెంటకరాయలు గారు.

"మహారాజ! గంజికేంద్రాలు, చలివేంద్రాలు చక్కగా నిర్వహించబడుతున్నాయి. అయితే....." ఆపేశాడు.

"ఏమిటి మంత్రిగారు! ఆపేశారు పూర్తిచేయండి".

"ఏమని చెప్పమంటారు మహారాజా! మనం ఏర్పాటు చేసిన భోజన సౌకర్యాలు చాలవన్నట్లు వారు ఆకలికి తాళలేక కలబందగడ్డలు తింటున్నారు".

"అవునా! కోశాధికారి ధర్మన్నా! మన ఖజానా సంగతేమిటి?"

"పెనుగొండ రాయలవారినుండి వచ్చిన ధనధాన్య సహాయం, గూటి బయలు నుండి గంగరాజుల వారు పంపించిన ధాన్యం చాలావరకు ఖర్చయిపోయింది. మహారాజా! అతి జాగ్రత్తగా వాటిని వినియోగిస్తున్నాం. త్వరలోనే....."

"సుఖసంపదలతో, సస్యశ్యామలంగా శోభిల్లిన ఈ బుక్కపట్టణ సంస్థానంనకు ఏమిగతి పట్టినది!".

"అంతా దైవనిర్ణయం మనమేమి చేయగలం మహారాజా" శాస్త్రి గారు అన్నారు.

"మీకందరకు తెలుసు! మా మామగారైన పెద్దరాజువీరయ్య నా తెలివితేటలకు మెచ్చి నన్ను ఈ బుక్కపట్టణ సంస్థానాధీశునిగా చేశారు. వారు మరణించి ఏడాది గడిచింది. ఈ పాళెమున ప్రజలను కన్నబిడ్డల వలె పాలించవలెనని సంకల్పించుకున్న నాకు ఏమిటి ఈ అగ్నిపరీక్ష!?" అందరిముందు తన బాధ, వేదన వెళ్ళగక్కారు వెంకటరాయలు.

"కష్టాలు కలకాలం వుండవు మహారాజ! త్వరలోనే మనకు మంచిరోజులు వస్తాయి" మంత్రి చెన్నబసప్ప అన్నాడు.

"అయినా! ఈ కరువునుండి బయటపడుటకు తరుణోపాయమే లేదా! మీరైనా చెప్పండి పెద్దమనుషులారా!"

"మహారాజా! కప్పలపెళ్ళిళ్ళు చేశాం" ఊరి పెద్దమనిషి అన్నాడు.

"గాడిదలకు పెళ్ళిళ్ళుచేసి ఊరేగింపుచేశాం. కానీ....." మరో పెద్దమనిషి అన్నాడు.

"ఊరిలో బొడ్రాతికి నూటొక్కమంది ముత్తైదువులతో నూటొక్కనిండుకడవల నీళ్ళుపోయించితిమి! అయినా వర్షం వొంగిరాలేదు" అన్నాడు మరో పెద్దమనిషి.

"మహారాజా! మన ఊరిదేవత పెద్దమ్మ తల్లికి జంతుబలిస్తే ఫలితముంటుందే మోనని నా సలహా" అన్నాడు ఇంకొక పెద్దమనిషి.

"వద్దు వద్దు! మన ప్రాణాలు పోయినా ఫరవాలేదు. మరో ప్రాణిని బలియ్యవద్దు. మా మామ వీరయ్యగారి హయాంలోనే జంతుబలి నిషేధం జరిగింది కదా!"

"మహారాజా! మీరు ఏమీ అనుకోనంటే నాదో విన్నపం" శాస్త్రి గారు అన్నారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1784**

* * *